మహిళపై చిరుత కూనల దాడి

కాణిపాకం, డిసెంబర్ 1 ప్రభాతవార్త: మహిళపై చిరుత కూనలు దాడిచేసి గాయ పరచిన సంఘటన కాణిపాకం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పుత్రమద్ది వద్ద రెండు రోజుల క్రితం జరిగింది. ఆల స్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటనకు సంబందించి స్థానికుల కథనం మేరకు వివరాలిలావున్నాయి,పుత్రమద్దికి చెందిన కాంతమ్మ అనే మహిళ గత ర ఎండు రెండు రోజుల క్రితం వ్యవసాయ పనుల కోసం గ్రామ సమీపంలోని మామిడితోట వద్దకు వెళ్ళింది. మామిడితోటలో ఒంటరిగా వున్న కాంతమ్మపై రెండు చిరుత కూనలు దాడికి పాల్పడ్డాయి. దీనితో ఆమె చిరుత కూనల దాడి నుండి ఆమె స్వల్పంగా గాయపడింది. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు మండల అటవీశాఖ డీఆర్వో రాకేష్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అలాగే చిరుతపులి దాడి పట్ల అప్రమత్తంగా వుండాలని, ఎవ్వరూ పొలాల వద్దకు ఒంటరిగా వెళ్ళరాదని సూచించారు.

పెద్దపర్తికుంట అటవీ ప్రాంతంలో గజరాజుల గుంపు

- ఆరు ఏనుగులు మకాం..
అలుగుమానిపల్లిలో పంటలు ధ్వంసం !!

కుప్పం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

తమిళనాడు అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఆరు ఏనుగుల గుంపు గుడుపల్లె మండలం పెద్దపర్తికుంట, చిగురుగుంట గనుల సమీపంలోని అటవీ ప్రాంతంలో మకాం వేశాయి. ఈ ఏనుగులు సోమవారం వేకువజామునే అలుగుమానిపల్లి గ్రామ సమీపంలోని పంట పొలాలను కొంత మేర ధ్వంసం చేశాయి. సమాచారం అందుకున్న అటవీ అధికారులు ఏనుగులను మరలా వెనక్కు తిప్పి పంపే యత్నం చేయగా ఆరు ఏనుగులు పెద్దపర్తికుంట అటవీ ప్రాంతంలో చేరాయి. ఇటీవలే రామకుప్పం, కుప్పం మండలాల్లో హల్‌చల్‌చేసిన జంట ఏనుగుల్లోని ఓ ఏనుగు కూడా ఈ గుంపులో ఉన్నట్లు సమాచారం. ఎఫ్‌ఆర్వో జయశ ంకర్ మాట్లాడుతూ అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలు ఎవరూ రాత్రిపూట బయటకు రావద్దని, రైతులు పొలాల వద్దకు వెళ్లరాదని సూచించారు.

ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన

- ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే గురజాల

చిత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి వుండాలని ఎమ్మెల్యే గురజాల జగన్మో హన్‌నాయుడు పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నిరోధక దినోత్సవం పురస్క రించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చిత్తూరు నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి భారతి, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, మేయర్ అముద, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టిడి సుధారాణి, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ పద్మాంజలి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి మందులు లేవని వ్యాధిని కట్టడి చేయడం ఒక్కటే మార్గమన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి భారతి మాట్లాడుతూ యువత హెచ్‌ఐవిపై అవగాహన కలిగి ప్రివెన్షన్ ఇస్ బెటర్ దెన్ క్యూర్ అనే నినాదంతో ముందుకెళ్ళాలన్నారు. హెచ్‌ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకూడదన్నారు. ఈ ర్యాలీ చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రారంభమై గాంధీ సర్కిల్ వరకు సాగింది. గాంధీ సర్కిల్ ఆవరణలో నర్సింగ్ విద్యార్థినిలు మానవహారంగా ఏర్పడి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జడ్పీ సమావేశభవనంలో ఎయిడ్స్ దినోత్సవంపై జరిగిన సమావేశంలో డిఎంహెచ్‌ఓ డాక్టర్ డిటి సుధారాణి, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ వెంకటప్రసాద్, అపోలో ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ రంగనాథ్, నర్సింగ్ విద్యార్థినిలు, వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొంగుతున్న వాగులు వంకలు

కలుజులు పారుతున్న చెరువులు : జనజీవనం అస్తవ్యస్తం

శ్రీకాళహస్తిరూరల్,తొట్టంబేడు,డిసెంబర్ 1 ప్రభాతవార్త

దిత్వా తుఫాను ప్రభావంతో సోమవారం ఉదయం నుంచి ఎడతెరపి లేని వాన కురుస్తుంది. దాంతో వాగులు వంకలు పొంగి పోర్లుతున్నాయి. శ్రీకాళహస్తి ఇరిగేషన్ సబ్‌డివిజన్‌లోని 450చెరువులు నిండాయి. కలుజులు పారుతున్నాయి. పలు ప్రాంతాలకు రాకపోకలు స్థంభించాయి. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది.తొట్టంబేడు మండలంలోని కారాకొల్లు గ్రామానికి రాకపోకలు స్థంభించాయి. ఇక్కడ నది దాటనివ్వకపోవటంతో అవతల ఐదారు గ్రామాలకు రాకపోకలు స్థంభించాయి. చెరువులు కలుజులు పారుతుండటంతో స్వర్ణముఖి నిండుగా పారుతుంది. ఎడతెరపి లేని వర్షంతో వ్యాపారాలు మూలపడ్డాయి. ముఖ్యంగా ఏర్పేడు,శ్రీకాళహస్తి మండలాన్ని స్వర్ణముఖి నదివద్దఅడ్డగించి వేరు చేస్తున్నాయి. ఇక శ్రీకాళహస్తి-ముచ్చివోలు మార్గంలో కాలువలు అడ్డగించటంతో రాకపోకలు అంతరాయం కల్గుతుంది. శ్రీకాళహస్తి మండలంలోని తొండమనాడు చెరువు నిండి కలుజు పారుతుం డటంతో చెర్లోపల్లి, ఊరందూరు,నాయుడు చెరువు, కమ్మకొత్తూరు చెరువులు నిండాయి. ఇక సున్నపు కాలువ పొంగి పొర్లుతుం డటంతో రెవెన్యూ, పోలీసు శాఖలు అప్రమత్తమయ్యాయి. అయితే ముందుజాగ్రత్త చర్యలుగా శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి, ఇరిగేషన్,రెవెన్యూశాఖ ల అధికారులతో సమీక్షించారు.అంతేకాక గుడిసెలు కల్గిన గిరిజన కాలనీల్లో పరిస్థితిని సమీక్షించి వారికి పునరావస కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రెక్కాడితే కానీ డొక్కాడని గిరిజనులకు భోజన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అంతేకాక ఆయా ప్రాంతాల్లో తెలుగుదేశం తమ్ముళ్లు స్పందించాలని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రమాద స్థాయికి చేరుకకుంటున్న చెరువులు:

అక్టోబర్ మాసంలో కురిసిన భారీ వర్షాలతో ఇరిగేషన్ శాఖకు చెందిన చెరువులు నిండటంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షంతో గ్రామాల్లో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.20రోజుల క్రితం కెవిబిపురం మండలంలోని రాయల్ చెరువు కట్ట తెగటంతో గ్రామాలను విషాదంలో ముంచిన సంఘటన జనం మరువక ముందే దిత్వా తుఫానుతో ఎడతెరపి లేని వర్షం కురుస్తుండటంతో ఏం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు.

పంటల పరిరక్షణకు రైతుల చొరవ:

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న దిత్వా తుఫానుతో ఎడుతెరిపి లేని వర్సం కురుస్తుండటతో నార్లు పోసుకున్న రైతులు,నాట్లు వేస్తున్న రైతులు పంటలను ఎలా కాపాడుకోవాలనే దిశగా పరిశీలిస్తున్నారు.దిత్వా తుఫానుతో నిండుతున్న చెరువులను వాగులను శ్రీకాళహస్తి టూటౌన్ సిఐ నాగార్జున్‌రెడ్డి పలు ప్రాంతాలను పరిశీలించారు.

కలుజు పారుతున్న తొండమనాడు చెరువు

ఎడతెరపి జడివానతో అతలాకుతలం

-నీట మునిగిన పంట పొలాలు,-స్తంభించిన జనజీవనం

చౌడేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా దిత్వా తుఫాన్ ప్రభావంతో ఎడతెరపి లేకుండా జడివాన కురుస్తోంది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ప్రధాన పంట అయిన వరి, పలు వాణిజ్య పంటలు నీట మునిగాయి. జనజీవనం స్తంభించి పట్టణం, పల్లెసీమలు నిర్మానుషంగా కనిపించాయి. దిత్వా తుఫాను కారణంగా మండలంలోని పలు చోట్ల వరిపంట నీట మునిగింది. ఆమినిగుంట, దిగువపల్లి, కాగతి, కాటిపేరి, దుర్గసముద్రం, ఎ.కొత్తకోట, చారాల, పెద్దకొండామర్రి, పరికిదొన, గడ్డంవారిపల్లి తదితర పంచాయతీ గ్రామాలకు చెందిన రైతుల పంట పొలాలు నీట మునిగి అపార నష్టాన్ని మిగిల్చాయి. వరిపంటలన్నీ కోతదశలో వుండి చేతికందే సమయంలో తుఫాన్ తమ కొంప ముంచిందని రైతులు వాపోతున్నారు. వ్యవసాయం జూదంలా మారిన ప్రస్తుత సమయంలో రుణాలు చేసి పంటలు చేశామనీ, వరిపంట దిగుబడి ఆశాజనికంగా వుందని సంతోషించే సమయంలో తుఫానుతో తమ ఆశలన్నీ అడియాశలయ్యాయని వారన్నారు. రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా నిలకడా వర్షం కురుస్తున్నందున దినసరి కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఈదురు గాలులకు చలి విజృంభిస్తుండటంతో వృద్ధులు, పిల్లలు ఇళ్ళకే పరిమితమయి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పలు గ్రామాల్లో ఇళ్ళ మద్యనే చింతచెట్లు కూలేందుకు సిద్ధంగా వున్నాయి. వాటిని తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఎట్టకేలకు చెరువు నుండి

వెలుపలికి వచ్చిన ఏనుగు

- వైద్య పరీక్షల నిమిత్తం తిరుపతి జూకు తరలింపు

చిత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

యాదమరి మండలం తెల్లరాళ్ళపల్లి పంచాయతీ గుడ్డివాని చెరువు బురద కుంటలో కూరుకుపోయిన ఏనుగును ఎట్టకేలకు సోమవారం అటవీశాఖ, పోలీసు అధికారులు వెలుపలికి తీసుకువచ్చారు. ఏనుగు కాళ్ళకు తీవ్రంగా గాయాలు వుండటంతో ఏనుగుకు ప్రథమ చికిత్స చేసిన అనంతరం దానిని మెరుగైన చికిత్స కోసం తిరుపతి జువాలజికల్ పార్కుకు తరలించారు. శనివారం అర్ధరాత్రి ఆ ఒంటరి ఏనుగు తెల్లరాళ్ళపల్లి పంచాయతీ పరిధిలో అటవీ ప్రాంతంలో వున్న గుడ్డివానిచెరువులోకి వెళ్ళి బురదలో చిక్కుకొంది. ఈ విషయంను ఆదివారం తెల్లవారుజాము గుర్తించిన స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు అటు తమిళనాడు రాష్ట్ర అటవీశాఖ అధికారులతో పాటు సిఎఫ్‌ఓ యశోద ఆధ్వర్యంలో జిల్లా అటవీశాఖ అధికారి శ్రీనివాసులు, ఎఫ్‌ఆర్‌ఓలు థామస్, పట్టాబిలు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ హరి, యాదమరి ఎస్‌ఐ ఈశ్వర్‌యాదవ్, ఇతర అధికారులు ఆధ్వర్యంలో చెరువు బురద కుంటలో చిక్కుకున్న ఏనుగును ఒడ్డుకు చేర్చడానికి ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో పలమనేరు నుండి రెండు కుంకీ ఏనుగులు కృష్ణ, అభిమన్యులను తెల్లరాళ్ళపల్లి గుడ్డివారి చెరువు ప్రాంతానికి రప్పించి వాటి ద్వారా ఏనుగును చెరువు బయటికి రప్పించడానికి ప్రయత్నాలు చేశారు. అలాగే క్రేన్, కుంకీ ఏనుగుల సహాయంతో చెరువులో చిక్కుకున్న ఏనుగును బయటికి రప్పించడానికి చేసిన ప్రయత్నాలు ఆదివారం కొంత ఫలితాలు ఇచ్చినా ఏనుగును మాత్రం చెరువు బయటకు రప్పించడం మాత్రం కాలేదు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజాము నుండి అటవీ, పోలీసు శాఖలు చేసిన ప్రయత్నాలు ఫలితాలు ఇచ్చాయి. చెరువు ఊబిలో చిక్కిన ఏనుగును సురక్షితంగా సోమవారం బయటకు వచ్చింది. కాళ్ళకు ప్రథమచికిత్స దానిని తిరుపతి జువాలజిక్ పార్కుకు తరలించి అక్కడ చికిత్స చేయించాలని అటవీశాఖ అధికారులు నిర్ణయించారు.

కుటుంబ కలహాలతో

బిడ్డతో కలిసి ఆత్మహత్య

తిరుచానూరు, డిసెంబర్ 1, ప్రభాత వార్త:

దామినేడు ఇందిరమ్మ కాలనీలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకుని మృతి చెం దారు. భార్యాభర్తల మధ్య తరచూ జరుగుతున్న ఘర్షణల కారణంగా వారు ఇరువురితోపాటు రెండున్నర సంవత్సరం బాలుడుతో కలిసి ఆత్మహత్య చేసుకున్న ఘటన తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దామినేడు ఇందిరమ్మ కాలనీలో చోటుచేసుకుంది. తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ సమాచారం మేరకు తమిళనాడులోని వేలూరు జిల్లా గుడియాతంకు చెందిన సత్య వయసు సుమారు 35 సంవత్సరాలు అతని భార్య పుంగడి మరియు వారి కుమారుడు మనీ ముగ్గురు వ్యక్తులు దామినేడు ఇందిరమ్మ ఇండ్లలోని 46వ బ్లాకు ఖీ2 నందు నివసిస్తున్నారు. గత ఐదునెలలుగా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరి ఇంటి ఎదురుగా మృతుడి అత్త లక్ష్మి కూడా నివాసం ఉంటున్నారు. వారు గత వారం క్రితం తిరుపతిలోని తన బంధువులు ఇంటికి వెళ్లి తన నివాసానికి తిరిగి వచ్చారు. అనంతరం ఎదురుగా ఉన్నటువంటి తమ బంధువుల ఇంటిలో దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ భార్యాభర్తలు ఇరువురు తన కుమారుడితో కలిసి ఆత్మహత్య చేసుకుని ఉంటారని తెలిపారు. తరచూ భార్యాభర్తలు ఘర్షణలకు పాల్పడుతుంటారని ప్రాథమిక దర్యాప్తులో స్థానికుల ద్వారా తెలుసుకున్నాము అని అన్నారు. ఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణంగా తెలుస్తుందని తెలిపారు.

దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌కు పూర్వ వైభవం

ఘనంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం
కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ జయకుమార్

చంద్రగిరి, డిశంబర్ 1 ప్రభాతవార్త:

దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని సంతరించుకునే దిశగా తమవంతు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపి, జిల్లా పరిశీలకుడు డాక్టర్ జయకుమార్ అన్నారు. స్థానిక వైఎస్‌ఎంఆర్ కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఐరాల లోకేష్ రెడ్డి అధ్యక్షతన సోమవారం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కా ంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి నిరంతర కృషి జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో పర్యటిస్తూ అక్కడి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాల మేరకు దశల వారీగా కమిటీ అధ్యక్ష పదవులకు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇన్‌చార్జ్ దుర్గారెడ్డి రాంభూపాల్ రెడ్డి, ఎఐసిసి ఎస్సీ విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ దామోదర్, చిత్తూరు జిల్లా కోఆర్డినేటర్ భాస్కరయ్య, చిత్తూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ టిక్కిరాయల్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతగా సమస్యల పరిష్కారంపై దృష్టి- కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరై సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్రపాడెల్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, డిప్యుటీ కలెక్టర్లు కరుణకుమారి, విజయలక్ష్మీలు, కలెక్టరేట్ ఎఓ వాసుదేవన్‌లు పాల్గొని కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో పాటు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్

సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలకు సంబంధించిన ఆడిట్‌ను జిల్లా అధికారులు ప్రాధాన్యతగా పూర్తి చేయాలని, ఇందులో నాణ్యత బాగుండాలని ఆదేశించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు సమస్యలపై 232 అర్జీలు అందజేశారు. ఈ అర్జీలను పరిశీలించిన కలెక్టర్ సుమిత్‌కుమార్ క్షేత్ర స్థాయిలో సమ స్యలను పరిశీలించి పక్కాగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, సర్వే శాఖలకు సంబంధించి అత్యధికంగా 166 సమస్యలు అందాయి.

హత్య కేసులో పరారీలో ఉన్న ముద్దాయి అరెస్ట్

తడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త

బీహార్ రాష్ట్రానికి చెందిన సహమద్ ఆలీ అనే వ్యక్తి తడ మండలం చేనిగుంట గ్రామ సమీపంలో నేషనల్ హైవే పక్కన చేనిగుంట గ్రామానికి చెందిన కోగిలి రామయ్య అనేవ్యక్తి స్థలంలో పంచర్ షాప్ నిర్వహిస్తున్నారు అదే గ్రామానికి చెందిన మీంజూరు ప్రతాప్ 261125 తేదీన సాయంత్రం మద్యం మత్తులో పంచర్ షాప్ వద్దకు తన సైకిల్ని తీసుకెళ్లి రిపేర్ చేయమని సహమద్ ఆలీని అడగగా మృతుడు ఇక్కడ లారీలు మాత్రమే రిపేర్ చేస్తామని సమాధానం ఇవ్వడంతో గొడవదిగిన ముద్దాయి ప్రతాప్ ఇనుప రాడ్డుతో సిమెంట్ ఇటుక రాయలతో సహముద్ ఆలీని కొట్టి తీవ్రంగా గాయపరిచారు. అడ్డుగా వెళ్లిన కోగిలి రామయ్యను కూడా తలపై కొట్టి గాయపరిచారు తీవ్రంగా గాయపడిన సహమద్ ఆలీని మెరుగైన చికిత్స కోసం నెల్లూరుకు తరలించగా చికిత్స పొందుతూ 28112025 తేదీన సహమద్ ఆలీ మృతి చెందాడు పరారీలో ఉన్న నిందితుడు మీంజూరు ప్రతాప్ ను నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు పర్యవేక్షణలో సూళ్లూరుపేట సిఐ మురళి కృష్ణ సూచనలతో తడ ఎస్సై కొండప్ప నాయుడు వారి సిబ్బంది ముద్దాయి కోసం గాలింపు చర్యలు చేపట్టగా 30వ తేదీన అండగుండాల సమీపంలో దేవాలయంలో నిందితుడును అదుపులోకి తీసుకున్నారు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

నూతన సంవత్సరాదికి తిరుపతి జిల్లా

భౌగోళిక స్వరూపం మారుతుందా!?

ప్రభాతవార్త-తిరుపతి:

కూటమి ప్రభుత్వం జిల్లాల పునర్విభజన, రెవెన్యూడివిజన్లు, మండలాల మార్పుచేర్పులపై తీవ్రస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ప్రజాభిప్రాయ సేకరణతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మదనపల్లిని నూతన జిల్లాగా ప్రకటించారు. ప్రజాభిప్రా యానికి అనుగుణంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాతోబాటు ప్రస్తుత తిరుపతి జిల్లాలోనూ కొన్ని మండలాలు, రెవెన్యూ డివిజన్లను పాతజిల్లాల్లోనే కొనసాగించాలని డిమాండ్ ప్రజలనుండేగాక ప్రజా ప్రతినిధులు కూడా పేర్కొనడం ఆసక్తికరంగా మారింది. 2022లో కొత్తజిల్లాల్లో తిరుపతి జిల్లా ఉంది. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో కొన్ని మండలాలు, రెవెన్యూ డివిజన్లు, నెల్లూరుజిల్లాలో కొన్ని మండలాలును తిరుపతిజిల్లాగా ఏర్పాటుచేశారు. పాలనపరంగా చాలావరకు మారుమూల మండలాలు, కొత్త రెవెన్యూడివిజన్లతో తలనొప్పులు ఉన్నాయని అప్పట్లోనే ప్రజలు నిరసనలు తెలిపారు. ఏకంగా నిరాహారదీక్షలు కూడాచేపట్టారు. అయినా అస్తవ్యస్తంగా అర్థరహితంగా ఏర్పాటైన జిల్లాలు,రెవెన్యూ డివిజన్లతో ఇప్పుడు ప్రభుత్వం మరోసారి చక్కదిద్దేందుకు సాహసం చేసింది. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా కొన్ని మండలాలు, రెవెన్యూ డివిజ న్లను తిరిగి పాత జిల్లాల్లోనే కలిపేందుకు నిర్ణయం తీసు కుంటు న్నారు. తిరుపతి జిల్లాను బాలాజీజిల్లాగా మార్పుచేయాలని ప్రజలు కూడా కోరుతున్నారు.

-ఆ రెండు రెవెన్యూ డివిజన్లు విభజన తప్పదా!?:

మూడేళ్ళ క్రిందట ఉమ్మడినెల్లూరుజిల్లా నుండి గూడూరు, సూళ్ళూరు పేట డివిజన్లలోని అనేక మండలాలను తిరుపతిజిల్లా క్రిందకు తీసుకువచ్చారు. చిత్తూరు రెవెన్యూ డివిజన్‌లోని పాల సముద్రం, ఎస్ఆర్‌పురం, కార్వేటినగరం,వెదురుకుప్పం మండలాలను నగరి రెవెన్యూ డివిజన్ క్రిందకు తెచ్చారు. దీనివల్ల అప్పట్లోనే ఆయా మండలాల ప్రజలు తీవ్ర అభ్యంతరాలతో నిరసనలు చేపట్టారు. అప్పట్లో తిరుపతి జిల్లాలో చేరిన గూడూరు, సూళ్ళూరుపేట డివిజన్లను తిరిగి నెల్లూరుజిల్లాలోనే కలపాలని



తీవ్రస్థాయిలో ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. తిరుపతి, శ్రీకాళహస్తి డివిజన్ల క్రింద తిరుపతి,రూరల్,పాకాల, చంద్రగిరి, చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాళెం, పుత్తూరు, రామచంద్రాపురం, వడమాలపేట మండలాలు ఉన్నాయి. శ్రీకాళహస్తి డివిజన్ క్రింద శ్రీకాళహస్తి, రేణిగుంట, ఏర్పేడు, తొట్టంబేడు, నాగలాపురం, నారాయణవనం ,పిచ్చాటూరు, కెవిబిపురం మండలాలు ఉన్నాయి. అయితే కొత్తగా నగరి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో కొన్ని మండ లాలు చిత్తూరుజిల్లాలో కలసిపోయాయి. ఇప్పుడు నగరి నియోజ కవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలిపితే కార్వేటినగరం,వెదురుకుప్పం మండలాలు కూడా తిరుపతి రెవెన్యూడివిజన్‌లో కలపాలనే విజ్ఞప్తులు వస్తున్నాయి. నగరి డివిజన్‌లో చేర్చిన పాలసముద్రం, వెదురుకు ప్పం, ఎస్ఆర్‌పురం ఎటుపంపుతారనేది జనంలో చర్చమొదలైంది.

ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్

పాలసముద్రం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మండలంలో కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధి పనులు పడకేయడంతో కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడంతో పాటు చరిత్ర తిరగరాసి డాక్టర్ థామస్ గెలుపొందారు. ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా గెలిచినప్పటి నుంచి మండలాన్ని అభివృద్ధి బాటలో పరుగులు పెట్టిస్తూ సోమవారం ఏకకాలంలో 65.9 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్లు మరియు డ్రైనేజ్ పనులను ప్రారంభించారు. అనంతరం ప్రజలతో మమేకమై ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుని వారి నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. అనంతరం పాలసముద్రం హరిజనవాడలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు మరియు కుటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహనే ప్రధాన ఆయుధం

చిత్తూరురూరల్, డిసెంబరు 1 ప్రభాతవార్త:

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ప్రధాన ఆయుధమని సావిత్రమ్మ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షమ్సు అక్తర్ పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దే సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్, రెడ్‌రిబ్బన్ క్లబ్, జువాలజీ డిపార్టుమెంట్ సంయుక్తంగా అవగాహన సదస్సు ఏర్పాటుచేసారు. అనంతరం కళాశాల విద్యార్థినులతో కళాశాల నుంచి గిరింపేట వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసరు డా. షమ్సు అక్తర్‌తో పాటు అధ్యాపకులు డా.జి ధర్మమూర్తి, నాగరాజు, వెంకటేశులు, శివశంకర్, సురేష్, ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

పివికెయన్ కళాశాలలో.... పివికెయన్ కళాశాల విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ డా. జీవన్‌జ్యోతి ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించడానికి కళాశాల నుంచి గిరింపేట కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డా.ఎస్.నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసరు డా.రామ్మూర్తి, డా. తేజోమూర్తి, డా. రాజేష్‌కుమార్, కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

తవణంపల్లెలో ఘనంగా ఎయిడ్స్ ర్యాలీ,మానవహారం

తవణంపల్లె, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రం తవణంపల్లెలో సోమవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ఈర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మండల వైద్యసిబ్బంది, స్థానిక టి.పుత్తూరు రోడ్డు నుండి పాత పోలీస్‌స్టేషన్ వరకు గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈమేరకు వీరు 'ఎయిడ్స్ అంటువ్యాధికాదు- అంటించుకునేవ్యాధి' 'నిశ్శబ్దాన్ని చేదిద్దాం - ఎయిడ్స్ వ్యాధి గురించి తెలుసుకుందాం' 'ఎయిడ్స్ వద్దు-కండోమ్ ముద్దు' వంటి నినాదాలు చేశారు. సీహెచ్ఓ జ్ఞానశేఖర్,, పీహెచ్ఎన్, హెల్త్ సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు,ఏఎన్ఎంలు, ఆషా వర్కర్లు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే సమాజంలో మార్పు - ఎమ్మెల్యే గురజాల

చిత్తూరురూరల్, డిసెంబరు 1 ప్రభాతవార్త:

ఆధ్యాత్మికతతోనే సమాజంలో మార్పు సాధ్యమని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తెలిపారు. సోమవారం కట్టమంచిలోని విశ్వశాంతి భవన్ నందు ప్రజాహిత బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రారంభమైన శ్రీభగవద్గీత ప్రవచన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మనసును పరిశుభ్రంగా వుంచుకొని ప్రశాంతమైన జీవనం సాగించడమే జీవన విధానమని, భగవద్గీత అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తుందన్నారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సత్వరం దళితులకు న్యాయం

- కలెక్టరేట్ ఎదుట దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన

చిత్తూరుహెల్త్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

ఐరాల మండలం గాజులపల్లి దళితవాడ ప్రజలకు సత్వరం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా దళిత హక్కుల పోరాట సమితీ అధ్యక్షుడు ఎస్.నాగరాజు డిమాండ్ చేశారు. గాజులపల్లి దళితవాడకు వెళ్తున్న దారిని అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. నిరసన కార్యక్రమం అనంతరం గ్రామస్తులు కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు గోపినాథ్, మణి, రఘు, కుమార్‌స్వామి, గ్రామస్తులు రేఖ, లక్ష్మీ, జయంతి, గీత, చిట్టెమ్మ, పట్టాబి తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు సమయపాలన పాటించాలి

భాకరాపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

వైద్యులు సమయపాలన పాటించాలని మండల టీడీపీ నాయకులు మెడికల్ ఆఫీసర్ శ్రీధర్ ని కోరారు. చిన్నగొట్టిగల్లు సామాజిక ఆరోగ్య కేంద్రం లో పని చేసే సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావడం లేదని పిర్యాదులు వస్తున్నాయని ఆసుపత్రి పని వేళ్లలో రోగుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని అలా చేయకుండా మర్యాదగా వ్యవహరించాలన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని ఆసుపత్రి సిబ్బంది ని కోరారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని స్థాపిద్దాం

సోమల, డిసెంబర్ 1 ప్రభాతవార్త

సమాజం నుండి ఎయిడ్స్ మహమ్మరిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని సోమల ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి జయసింహ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా సోమవారం నర్సింగ్ విద్యార్థులు ఆశ వర్కర్లు , వైద్య సిబ్బంది పోలీసులతో కలిసి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ లక్షణాలు కలిగిన వ్యక్తులు రహస్యంగా తమను కలిసి వైద్యం పొందవచ్చని ఆయన తెలిపారు.

ఎయిడ్స్‌వ్యాధిని ద్వేషిద్దాం సోకిన మనిషినికాదు

చౌడేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఎయిడ్స్ వ్యాధిని ద్వేషిద్దాం వ్యాధి వచ్చిన వారిని కాదని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయప్రకాష్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు, ఆరోగ్యకేంద్రం సంయుక్తంగా పట్టణంలో ర్యాలీ, బస్టాండులో మానవహారం నిర్వహించారు. వైద్యాధికారిని మోనా, ఎన్ఎస్ఎస్ కార్యనిర్వహణాధికారి బాలాజీ, ఎఎన్ఎంలు, అధ్యాపకులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణకు అందరూ కృషి చేయాలి

సదుం డిసెంబరు1 ప్రభాతవార్త

ఈరోజు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధుల లో ఎయిడ్స్ వ్యాధి ఒకట ని దాని నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెరుకువారిపల్లి పిహెచ్సి వైద్యాధికారి చరణ్ అన్నారు. సోమవారం చెరుకువారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించారు .ఈసందర్భంగా సదుం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి వైద్యారోగ్య సిబ్బంది మరియు జూనియర్ కాలేజీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సదుము పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. వైద్యులు ప్రసాదరాజు ఆరోగ్య పర్యవేక్షణ సిబ్బంది నీలకంఠ, ఐసిటీసీ కౌన్సిలర్ బాలాజీ,టీబీ సూపర్వైజర్ లక్ష్మీపతి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ రషీద్, ఆరోగ్య కార్యకర్తలు హేమలత, సరస్వతి ,సుజాత,ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటనాథరెడ్డి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్‌బాలస్వామి,జడీష్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం

పూతలపట్టు, డిసెంబర్ 1, ప్రభాతవార్త

మండలంలో ఉన్న పి.కొత్తకోట పంచాయతీ సమీపాన సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కోమలి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం డాక్టర్‌లు వెంకటేశ్వరరావు కుమార్ రాజా సోమశేఖర్ రెడ్డి నర్మద, హెడ్ నర్స్ ఉమాదేవి, ఆశాలు పాల్గొన్నారు. అదే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పూతలపట్టు ప్రిన్సిపాల్ వి. రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

సంక్షేమ పథకాలు క్రమం తప్పకుండా అందించే ఘనత తెలుగుదేశం పార్టీదే

సోమల డిసెంబరు 1(ప్రభాతవార్త)

ప్రజల సంక్షేమం కోసం క్రమం తప్పకుండా పథకాలను అందిస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందని వల్లిగట్ల పంచాయతీ గల్లా వారి పల్లి దేశం నాయకుడు శేఖర్ అన్నారు. సోమవారం పెన్షన్లను సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి అర్హులకు పంచిపెట్టారు. అలాగే ఇరికిపెంట పంచాయతీలో ఏఎంసీ చైర్మన్ కర్ణం శ్రీనివాసులు నాయుడు, వేటూరు పంచాయతీలో శ్రీనివాసులు, సోమలలో పాయల శివ, తదితరులు పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు.

ప్రజా సమస్య పవన్ కళ్యాణ్ వరకు కోలా సోమశేఖర్

పుంగనూరు డిసెంబర్ 1 ప్రభాతవార్త

అత్యంత కష్టమైన సమస్యలు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వరకు తీసుకువెళ్లి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని జనసే ననియోజకవర్గ నాయకులు కోలా సోమశేఖర్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల జనసేన జనవాని ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మడ్లాడుతూ జానవాణిని ప్రజలు సద్వినియగం చేసుకోవాలని, త్వరలోనే భారీ కార్యక్రమాలతో ప్రజల చెంతకు చేరేవిదంగా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

కాణిపాకం, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో పారిశుద్ధ్యంపై సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ సూచించారు. సోమవారం దేవస్థానంలో విస్తృతంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా బస్టాండు, ఉచిత దార్మెంటరీ హాల్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈసందర్భంగా అయ్యప్పస్వాముల భక్తుల రద్దీ వర్షాల ప్రభావంను దృష్టిలో వుంచుకుని శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఎప్పటి కప్పుడు చెత్త చెదారంను శుభ్రంచేయాలని సిబ్బందికి సూచించారు. దార్మెంటరీ హాలులో సౌకర్యాలపై భక్తులను ఆరా తీశారు.అయ్యప్ప భక్తుల రద్దీ దృష్ట్యా తాత్కాల్కి మరుగుదొడ్లును సిద్ధంగా వుంచాలని ఆదేశించారు. ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సేవకు కూటమి ప్రభుత్వం అంకితం

- ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సేవకు అంకితమవుతుందని ప్రభుత్వవిప్, కడ పిఎసి చైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం డికెపల్లి, సామగుట్టపల్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తప్పక పెన్షన్లు మంజూరు చేస్తుందని ఇందులో ఎలా ంటి అపోహలు వద్దని సూచించారు. ఈనెలలోనే స్పెజ్‌కేటగిరీలో నూతన పెన్షను మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, కడ సభ్యుడు రాజ్‌కుమార్,మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, కౌన్సిలర్లు జాకీర్, సోమశేఖర్, వేలు, నేతలు సతే ్యంద్రశేఖర్, డికెపల్లి మణి, నబీ, ఎఎంసి డైరెక్టర్ ఇర్ఫాన్,కార్పోరేషన్ డైరెక్టర్ తిరుమగళ్ తదితరులు పాల్గొన్నారు. కాగా కంగుంది ఎస్సీ కాలనీలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, మల్లానూరులో ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, పాతపేటలో కడ సభ్యుడు రాజ్‌కుమార్, ఆయా వార్డుల్లో కౌన్సిలర్లు,స్థానిక నేతలు పెన్షన్లు పంపిణీ చేశారు.

జననాయకుడు అర్జీలను పరిష్కరించాలి : కడ పి.డి.

కుప్పం, డిసెంబర్1 ప్రభాతవార్త

ప్రజలు వివిధ సమస్యలపై జననాయకుడు పోర్టల్‌కు అందించిన అర్జీలపై అధికారులు స్పందించి పరిష్కరించాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. సోమవారం మండల కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈసందర్భంగా ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ డిసెంబర్ చివరివారం లేదా జనవరిలో సిఎం చంద్రబాబునాయుడు కుప్పం పర్యటన ఉ ంటుందన్నారు. అంతలోగా వందకు వందశాతం అర్జీలనుపరిష్కరించాలని ఆదేశించారు. అలాగే కుప్పంలో ఇ - మోటోరాడ్ కంపెనీ రూపొందించిన ఎలక్ట్రిక్ సైకిళ్లను మార్కెట్ ధరకంటే తక్కువగా రూ 24వేలకు ఇఎంఐ సౌకర్యంతో అందించడం జరుగుతుందన్నారు. దీనిపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంను అతిత్వరలోనే కుప్పంలో నిర్వహించడం జరుగుతుందని ఇందుకు ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని హాజరయ్యే అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్లు చిట్టిబాబు,శివయ్య, డిఇలు గురవారెడ్డి, పురుషోత్తం, ఎంపిడిఓ వెంకటేశ్ వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీలో కుప్పం మున్సిపాలిటీ ఫస్ట్

కుప్పం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఎన్టీఆర్ భరోసా సామాజికపెన్షన్ల పంపిణీలో కుప్పం మున్సిపాలిటీ జిల్లాలోనే ప్రథమస్థానంలో నిలిచింది. మున్సిపల్ పరిధిలో 5357పెన్షన్లు ఉండగా సోమవారం మధ్యాహ్ ్నం కల్లా 5099మందికి 95.18శాతం మేర పెన్షన్లను పంపిణీ చేసినట్లు కమీషనర్ శ్రీనివాసరావు తెలిపారు. రెండో స్థానంలో శాంతిపురం, మూడో స్థానంలో కుప్పం గ్రామీణ మండలాలు నిలిచాయి.

ఇటు పెన్షన్ సొమ్ము..అటు తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం

కుప్పం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో ప్రతినెలా ఒకటిన అర్హులకు ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్లతో పాటు దళిత, గిరిజన వాడల్లో తిరుమలశ్రీవారి ప్రసాద ం అయిన లడ్డూను సైతం పంపిణీ చేపడుతున్నారు. సోమవారం కంగుంది ఎస్సీ కాలనీలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్న ం , టిటిడి డైరెక్టర్ వైద్యంశాంతారాం పెన్షన్లతో పాటు లడ్డూను పెన్షన్‌లబ్దిదారులకు అందించారు. ఈసందర్భంగా టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం మాట్లాడుతూ ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు సూచనలతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రతినెలా రెండు పంచాయతీల్లో పెన్షనర్లకు శ్రీవారి లడ్డూ ప్రసాదాన్నిఅందిస్తున్నట్లు తెలిపారు. దీనిపై లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పెన్షన్లు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్సీ గౌనివారి

శాంతిపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మండలంలోని శివరాంపురం, కొలమడుగు, సిద్ధారెడ్లపల్లి,రామాపురం గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పంపిణీ చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సచివాలయ సిబ్బంది, నేతలు పెన్షన్లను లబ్దిదారులకు అందించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నందిగం ఉదయ్‌కుమార్, కార్మిక సంక్షేమ బోర్డు సభ్యుడు విశ్వనాథ నాయుడు, సర్పంచ్ జనార్ధనరెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

రామకుప్పం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం తాండా ప్రధాన రహదారిలో టువీలర్- మినీ టెంపో ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తికి తీ వ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. రామాపురం తాండాకు చెందిన గోవిందనాయక్ (36) గ్రామంనుంచి 89 పెద్దూరు వైపుటువీలర్‌లో వస్తుండగా ఎదురుగా వస్తున్న మినీటెంపోఅతన్నిఢీకొంది.దీంతో గోవిందనాయక్‌కు తీ వ్రగాయాలు కాగా కుప్పం పిఇఎస్‌కు తరలించారు.

విద్యార్థులచే ఎయిడ్స్‌పై అవగాహనర్యాలీ

వి.కోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజ్ రెడ్ రిబ్బన్ క్లబ్, పోలీసు శాఖ ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండడంతో పాటు ప్రజలను ప్రాణాంతక ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

రామకుప్పం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను సోమవారం మండలంలో నేతలు చేపట్టారు. ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేతలు గోపీనాథ్, మునస్వామి, పట్ర నారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ,నేతలు ఆనందరెడ్డి, ఆంజనేయరెడ్డితో పాటు నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

13లక్షలతో నూతన సిమెంట్ రోడ్డు

శాంతిపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో మండలంలోని రేగడదిన్నేపల్లి ఎస్సీ కాలనీలో 13లక్షలతో నూతనంగా సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులకు టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. మండలంలో అవసరం ఉన్న చోట రోడ్ల నిర్మాణాలు చేపడ్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నేతలు రాజేంద్రప్రసాద్, రమేష్‌రెడ్డి, అరుణాచలం, మంజునాథ్, ప్రసాద్, గోపాల్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

హాస్టల్‌ను పరిశీలించిన ఎన్‌హెచ్‌ఆర్ఎం ఉపాధ్యక్షురాలు

బైరెడ్డిపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

స్థానిక ఎస్సీ హాస్టల్‌ను సోమవారం జాతీయ మానవ హక్కుల కమీషనర్ ఉపాధ్యక్షురాలు ఎం.విజయ పరిశీలించారు. ఈసందర్భంగా పిల్లల చదువులు, అందిస్తున్న ఆహారం, వసతులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కాగా చలికాలంలో నీళ్లు కాచుకునేందుకు హీటర్ అవసరం ఉందని వార్డెన్ మురళి కోరగా తప్పకుండా హీటర్ అందిస్తామని ఆమె తెలిపారు.

పలమనేరు ఉర్దూ జెఎసి సమావేశం

పలమనేరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త: పలమనేరు ఉర్దూ జెఎసి తొలి సమావేశం సోమవారం స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి పాఠశాల హెచ్ఎం షేక్‌సాప్తూ సాహెబ్ అధ్యక్షత వహించారు. ఉర్దూ అంగన్‌వాడి సెంటర్ల ఏర్పాటు, ప్రత్యేక ఉర్దూ డిఎస్సీ నిర్వహణ. ఉర్దూ సిఆర్సి ఏర్పాటు, సెక్షన్ పాఠశాలల్లో ఉర్దూకు ప్రాధాన్యం తదితర అంశాలపై చర్చించారు. ఉర్దూ పాఠశాలల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ఒకటో తేది వస్తే.. అవ్వ తాత కళ్లలో ఆనందం

- ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్

చిత్తూరురూరల్, డిసెంబరు 1ప్రభాతవార్త:

ప్రతినెల 1వ తేది వస్తే అవ్వ, తాతల కళ్లలో ఆనందం కనిపిస్తోందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. సోమవారం నగరపాలక సంస్థ పరిధి 20వ వార్డు కాజూరులో సామాజిక పింఛన్ల కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులతో కలసి పలువురు లబ్దిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేసారు.స్థానిక ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకొని, పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మేయర్ అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, కమీషనరు నరసింహప్రసాద్, సహాయ కమీషనరు ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, మొదలియార్ కార్పొరేషన్ చైర్మెన్ త్యాగరాజన్, కార్పొరేటర్ అశోక్, క్లస్టర్ ఇన్‌ఛార్జీ కాజూరు బాలాజీ, తెదేపా నగర, మహిళా విభాగం నాయకురాళ్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా సామాజిక ఫించన్ల పంపిణీ

చిత్తూరురూరల్, డిసెంబరు 1 ప్రభాతవార్త:

చిత్తూరు రూరల్‌మండలం పాలూరు గ్రామపంచాయతీ పాలూరు, పాలంతోపు గ్రామంలోని లబ్దిదారులకు సామాజిక ఫించన్లను సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మండల రైతు అధ్యక్షుడు సుధీర్, ప్రసాద్, పాండురంగయ్య చెన్నయ్య, రాజేంద్ర, రవి, బాబు, హనుమంతుడు, మల్లేశ్వరనాయుడు పాల్గొన్నారు.

పేదల సేవలో కూటమి ప్రభుత్వం

చిత్తూరురూరల్, డిసెంబరు 1 ప్రభాతవార్త:

ప్రతినెల ఒకటవ తేదినే అవ్వతాత, వితంతులు, పేదలకు ఫించన్లను అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వంకు దక్కుతుందని 37వ డివిజన్ బిజెపి ఇన్‌ఛార్జీ షణ్ముగం పేర్కొన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం వృద్ధులకు, వితంతువులు, వికలాంగుల ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా ఫించన్లను అందజేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గీతా జయంతి వేడుకలు

పాకాల, డిసెంబర్ 1, ప్రభాతవార్త

గీతా జయంతిని పరిష్కరించుకొని తిరుపతి జిల్లా పాకాల శ్రీ రామకృష్ణ ఆశ్రమంలో గీతా జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వంద లాది మంది మహిళా మండలి సభ్యులు కలసి భక్తి ప్రవర్తలతో శ్రీమత్ భగవద్గీత పారాయణం చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు నిర్విరామంగా పారాయణ యజ్ఞ కార్యక్రమం జరిగింది. మొత్తం 18 అధ్యాయాలు పారాయణం చేశారు.

6న అర్చకుల సమావేశం

చిత్తూరుహెల్త్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

ఆర్థిక పరిపుష్టి లేని దేవాలయాలకు దూప దీప నైవేద్యం పథకం కింద ఆర్థిక సహాయం పొందుతున్న ఆలయాల అర్చకుల సమావేశం ఈ నెల 6వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు చిత్తూరు పొన్నియమ్మన్ గుడి వీధిలోని శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో నిర్వహిస్తున్నట్లు దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ చిట్టెమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. దూప దీప నైవేద్యం పథకం కింద అర్చకులకు ప్రతి నెల విడుదల చేస్తున్న మొత్తం నేరుగా అర్చకుల బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతోందన్నారు. అయితే అర్చకుల ఖాతాలో జమ అవుతున్నది! లేనిదిః దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ కార్యాలయంకు తెలియడం లేదన్నారు. ఈ మేరకు 6వ తేదీ జరిగే సమావేశానికి అర్చకులందరు సంబంధిత ఇన్స్‌పెక్టర్ లేదా ఇఓ లేదా విఆర్ఓల వద్ద నుండి దృవీకరణపత్రం తీసుకుని హాజరు కావాల్సి వుంటుందన్నారు.

డిప్యూటీ ఎంపిడిఒగా విజయ్‌కుమార్‌రెడ్డి బాధ్యతలు

కుప్పం,డిసెంబర్ 1ప్రభాతవార్త

కుప్పం మండల డిప్యూటీ ఎంపిడిఒగా విజయ్‌కుమార్‌రెడ్డి సోమవారం బాధ్యతలుచేపట్టారు. ఈయన ఇదివరకు జడ్పీ, మండల పరిషత్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పదోన్నతి పొందారు. ఈసందర్భంగా విజయకుమార్‌రెడ్డిని కుప్పం తాలూకా ఎపిపంచాయతీరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి కెటి బాలకృష్ణ, సంఘ సభ్యులు ఎండి గ

తిరుపతి డివిజన్

పేదల కోసం పుట్టిన జెండా ఎర్రజెండా

రేణిగుంట డిసెంబర్ 1 ప్రభాతవార్త : పీడిత, తాడిత, పేద, బలహీన, కార్మిక, కర్షకుల బడుగు వర్గాల అభ్యున్నతి కోసం పుట్టిన ఏకైక జెండా ఎర్రజెండా అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి అన్నారు. రేణిగుంట పట్టణం అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఓ ప్రైవేటు బిల్డింగ్ నందు సోమవారం రేణిగుంట మండలం సిపిఐ పార్టీ సభ్యులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. సిపిఐ పార్టీ ఆవిర్భావం నుండి పేదల పక్షాన నిలబడి వారి అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నదని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మురళి నొక్కి వక్కాణించారు. కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి మణి, పార్టీ నియోజకవర్గ కార్యదర్శి గురవయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు కార్తీక్, మురళి, రజాక్, చంద్ర, జయరాం, సెల్వం, గురవయ్య, చంద్రకళ, రమణ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో పింఛన్ పండుగ

విజయపురం, డిసెంబరు 1 ప్రభాతవార్త: గ్రామాల్లో 1వ తేదీ వస్తే ఎన్‌టీఆర్ భరోసాతో పింఛన్ పంపిణీ పండుగ వాతావరణాన్ని నెలకొల్పుతుందని మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు పేర్కొన్నారు. సోమవారం నూతనంగా మంజూరైన పింఛన్లను విజయపురంలో రాష్ట్ర టీడీపీ బీసీసెల్ అధికార ప్రతినిధి చుక్కా ధనంజయ యాదవ్, మహారాజపురంలో చిత్తూరు పార్లమెంట్ టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరాజు, కోసలనగరంలో సింగిల్‌విండో అధ్యక్షుడు బాబుయాదవ్, ఇళ్ళత్తూరులో మునిభాస్కర్‌రాజు, కేవీ పురంలో సింగిల్‌విండో అధ్యక్షుడు బాబునాయుడు, నారపరాజు కండ్రిగలో దశరథరాజు, గొల్లకండ్రిగ దళితవాడలో తెలుగు మహిళా అధ్యక్షురాలు గుణభూషణమ్మ, మండలంలో పలువురు టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. ఉద్యోగులతో సమానంగాప్రభుత్వం పింఛన్ దారులకు భరోసా కల్పిస్తుందని ప్రశంసించారు.

స్టెప్స్ సారధ్యంలో ఎయిడ్స్‌దినోత్సవం

శ్రీకాళహస్తి,డిసెంబర్ 1 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ స్టెప్స్ సారధ్యంలో సుమారు 40 సంవత్సరాలుగా ఎయిడ్స్ బాధితులకు సేవా కార్యక్రమాలను అందిస్తున్నారు. ఈ నేపధ్యంలో వ్యవస్థాపకురాలు డాక్టర్ ప్రమీలమ్మ పర్యవేక్షణలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు. ఎయిడ్స్ అంటేనే భయపడే రోజుల్లో డాక్టర్ ప్రమీలమ్మ వారిని ఆదరించటం వైద్యసహాయ సహకారాలను అందిస్తున్నారు.ఈ నేపధ్యంలో సోమవారం 20 మంది ఎయిడ్స్ బాధితుల కుటుంబాలకు నెలకు సరిపడ్డ నిత్యావసర సరకులను అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్‌ను అవగాహనతో అరికట్టడానికి సాధ్యమౌతుందన్నారు. హెచ్ఐవి సోకిన గర్భవతి నుంచి బిడ్డకు రాకుండా ముందుజాగ్రత్తగా మందులు ఉపయోగించవచ్చునన్నారు. రాకుండా ఆరోగ్యపరంగా ఎలా ఉండాలని అనే అంశాలను డాక్టర్ ప్రమీలమ్మ వివరించారు. ఇంటికి సరిపడ్డ నిత్యావసర సరకులు, న్యూట్రిషన్ పౌడర్, దుప్పట్లను పంపిణి చేసారు. అలాగే వర్షాల కారణంగా పూరి గుడిసెలు కూలిపోయి కుములుతున్న సురేష్ కుటుంబాన్ని ఆదుకొనుగటకు రూ.5వేలు ఆర్థిక సమాయం అందించారు. ఈ సమావేశంలో ఐసిటిసి కౌన్సిలర్ భారతి,డిఎస్ఆర్‌సి కౌన్సిలర్ ఉష, ఎఆర్‌టి రాధిక,ల్యాబ్ అడ్వకేట్స్ టెక్నిషియన్ మునిస్వార్, అడ్వకేట్స్ మల్లికార్జునయ్య రాజేశ్వరరావు, సుధాకర్‌రెడ్డి స్టెప్స్ సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన మాజీ ఎంఎల్‌ఏ

శ్రీకాళహస్తి,డిసెంబర్ 1 ప్రభాతవార్త : మండలం ఎంపేడు పంచాయతీకి చెందిన ఎం.సఫీద్ రోడ్డు ప్రమాదంలో గాడపడ్డారు. ఆతని కాళ్ళకు ఫ్రాక్చర్ కావటంతో ఆయన్ను తిరుపతిలోని రుయాకు తరలించారు.అక్కడ చికిత్స పొందుతున్న సఫీద్‌ను సోమవారం మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆయన సతీమణి బియ్యపు వాణి, అత్త సామాను అనసూయమ్మలు ఆసుపత్రిలో పరామర్శించారు. వారితో పాటు ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్యయాదవ్, సర్పంచ్‌లు చెంగల్‌రాయులు, కొండయ్య, పార్టీకి చెందిన కేశవులురెడ్డి, ప్రభు, మదన్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు తీసుకోవటానికి నిరాకరించిన పోలీసులు

తొట్టంబేడు,డిసెంబర్ 1 ప్రభాతవార్త: తొట్టంబేడు పోలీసులు తీరుకు నిరసనగా శ్రీకాళహస్తి న్యాయవాదులు విధులు బహిష్కరించి ఆందోళనకు దిగారు. సోమవారం కోర్టు ఆవరణలో విధులు బహిష్కరించి ఆందోళన చేసారు. పోలీసుల తీరుకు నిరసనగా నినాదాలు చేసారు. శ్రీకాళహస్తి కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాది వినోద్‌పై కొందరు దాడి చేసారు. ఈ సంఘటనకు సంబందించి వినోద్ తొట్టంబేడు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయటానికి వెళ్ళారు. అయితే ఇక్కడిపోలీసులు ఫిర్యాదు తీసుకోవటానికి కూడా సుముఖంగా లేకపోవటంతో ఆందోళనకు దిగారు. ఆందోళన కార్యక్రమాల్లో అధ్యక్షుడు పూడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, ప్రదాన కార్యదర్శి తులసి,సహాయ కార్యదర్శి నాగరాజు, కంఠా ఉదయ్‌కుమార్, తులసి,బాలాజి తదితరుల పర్యవేక్షణలో ఆందోళన చేసారు.

జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు విద్యార్థులు

శ్రీకాళహస్తి,డిసెంబర్ 1 ప్రభాతవార్త : రాజస్థాన్‌లో జరిగే జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు పంగూరు పాఠశాలకు చెందిన 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం,అర్చనరెడ్డి ఎంపికైంది. సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని సత్కరించారు. 14ఏళ్ళలోపు ఖోఖో పోటీలకు జిల్లా నుంచి కొందరు విద్యార్థులు ఎంపికై వెళ్ళారు. అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకెన పాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో మొదటి స్థానం చిత్తూరు జిల్లా బాలికలకు బాలుర ద్వితీయ స్థానం సాధించగా పంగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు అర్చనరెడ్డి, కే.దీపలు 9వ స్థానం సాధించారు. అలాగే బాలుర పోలీల్లో ఎంహేమంత్ 7వ స్థానం, ఎం.తులసీకృష్ణ,ఎం.మునితేజలు 9వ స్థానం సాధించి పంగూరు పాఠశాల పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేసారని ప్రధానోపాధ్యాయుడు అభినందించారు.ఇక్కడ గెలుపొందిన వారిలో అర్చనారెడ్డి రాజస్థాన్‌లో త్వరలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన నున్నారు.

శివయ్య సేవలో గుంటూరు ఎంఎల్‌ఏ గల్లా

శ్రీకాళహస్తి,డిసెంబర్ 1 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరుని సేవలో సోమవారం గుంటూరు వెస్ట్ శాసనసభ్యురాలు గల్లా మాధవి కుటుంబసమేతంగా పాల్గొన్నారు. వారు స్వామి సేవకు రాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి ఆదేశాలతో ప్రోటోకాల్ ఎపిఆర్‌ఓ రవి వేదపండితులతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం తరువాత వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను, తీర్థ ప్రసాదాలను రవి, ఆలయ ఇన్సెపెక్టర్లు వెంకటస్వామి అందించారు.

నిరుపేదల చిరునవ్వు కోసమే పెన్షన్లు : ఎమ్మెల్యే బొజ్జల

శ్రీకాళహస్తిరూరల్,డిసెంబర్ 1 ప్రభాతవార్త : ప్రభుత్వంపై ఆర్థిక భారమైనా నిరుపేదల పెదవులపై చిరునవ్వుకోసం ముఖ్యమంత్రి చంద్రన్న పెన్షన్లను ప్రతి నెల 1వతేది పొద్దుపొడవక ముందే అందిస్తున్నారని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన స్వగ్రామమైన ఊరందూరులో ఇంటింటికి వెళ్ళి ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డెప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ బిజెపి నాయకులు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఓ వైపు రాష్ట్రాభివృద్ధి మరోవైపు సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి,నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కల్పనకు పరిశ్రమల ఏర్పాటు చేస్తూనే మరో వైపు ప్రతి నెల నిరుపేదలు,వికలాంగులు, వితంతు మహిళలు, ఒంటరి మహిళలకు అందించే పెన్షన్లను అందిస్తున్నామన్నారు. ఆయనతో పాటు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్, మార్కెటింగ్ కమిటి చైర్మెన్ చెంచయ్యనాయుడు,కన్నలి ప్రతాప్‌రెడ్డి, కన్నలి మోహన్‌రెడ్డి,అక్షింత కృష్ణయాదవ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాడ వాడల్లో పెన్షన్ల పంపిణీ :

శ్రీకాళహస్తి పట్టణంలోని 19 వార్డులో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్ నాయుడు సారధ్యంలో ఇంటింటికి వెళ్ళి పెన్షన్లను అందించారు. ఎన్‌టిఆర్ నగర్‌లో నెమళ్ళూరుబుజ్జి, జయరామారావువీధిలో డాక్టర్ ఉమేష్‌రావు,బహదూరుపేటలో ఢిల్లి బాబు, కుమారస్వామి తిప్పలో మస్తాన్ సారధ్యంలో పెన్షన్ల పంపిణి జరిగింది. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం నాయకులు, ద్వితీయశ్రేణి నాయకులు ట్రస్టుబోర్డు సభ్యుడు గోపినాథ్, బాలయ్య,సులేమాన్, శివకుమార్,సునీత, శేఖర్,శంకరయ్య, పాల్గొన్నారు.

స్విమ్స్ యూనివర్శిటీలో ట్రాన్స్ క్రేనియల్ వర్క్‌షాపు

తిరుపతి హెల్త్, డిసెంబర్ 1 ప్రభాతవార్త: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి మరియు సైకియాట్రీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ట్రాన్స్ క్రేనియల్ డైరెక్ట్ కరెంట్ స్టిమ్యులేషన్ పై వర్క్‌షాపు నవంబర్ 29, 30 తేదిలలో రెండు రోజులు పాటు స్విమ్స్, శ్రీ పద్మావతి వైద్య కళాశాల ఎడ్యుకేషనల్ యూనిట్ నందు నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా ఆర్.వి. కుమార్, రిసోర్స్ పర్సన్ డాక్టర్ అజయ్ కుమార్ మిడ్డే, కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి ప్రిన్సిపాల్ డా. కె.మాధవి, సైకియాట్రి విభాగాధిపతి డా.గణేష్ కుమార్‌ల జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య సేవల నాణ్యతను మెరుగుపరిచేందుకు సాంకేతిక పురోగతిని మానవ స్పర్శతో కలపడం ముఖ్యమైనదని పేర్కొన్నారు. రిసోర్స్ పర్సన్ డా. అజయ్ కుమార్ మిడ్డే మాట్లాడుతూ మెదడులో పనితీరు పెంపొందించడంలో టిడిసిఎస్ చేసే పాత్రపై ఒక సమాచారాత్మక వివరణ ఇచ్చారు. ఈ వర్క్‌షాపు నిర్వహించటకు అనుమతి ఇచ్చిన స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ సెక్రటరీగా డా.వి కుమారి వ్యవహరించారు.

తిరుపతిరూరల్ డిప్యూటీ ఎంపిడిఓగా పి.యన్.మణి

తిరుపతిరూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలం గ్రామ సచివాలయ డిప్యూటీ ఎంపిడిఓగా పి.యన్.మణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులలో జిఎస్‌డబ్ల్యుఎస్ మూడుస్థాయిల నిర్మాణానికి వేగవంతం చేసింది. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో పరిపాలనను మరింత శక్తివంతం చేయటానికి ప్రభుత్వం కీలక పదోన్నతులు మంజూరు చేస్తోంది. ఈ నేపధ్యంలో తిరుచానూరు గ్రామ పంచాయతీ గ్రేడ్-1 కార్యధర్శి పి.యన్.మణి డిప్యూటీ ఎంపిడిఓగా పదోన్నతి పొందారు. పిఆర్ అండ్ ఆర్‌డి కమిషనర్ విడుదల చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం పలు ఫీడర్ కేటగిరీల నుంచి అడ్‌హాక్ ప్రమోషన్‌ల జాబితా విడుదల చేయగా, అందులో జోన్-4 ఎంపిక జాబితాలో పి.యన్.మణి స్థానం దక్కించుకున్నారు. మండల పరిపాలనలో పి.యన్.మణి నియామకం కీలకంగా మారనుందని, స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు ఇది ఊతమివ్వనుందని అధికారులు పేర్కొంటున్నారు. డిప్యూటీ ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన పి.యన్.మణికి ఎంపిడిఓ దయాసాగర్, ఏఓ రంగనాథ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నడింపల్లి దత్తత

చంద్రగిరి, డిశంబర్ 1 ప్రభాతవార్త: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) విద్యార్థులు నడింపల్లి గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భక్తవత్సలం తెలిపారు. బుధవారం నుండి వారం రోజులు పాటు నడింపల్లి గ్రామంలో సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యక్తిత్వాన్ని, సేవాభావాన్ని సేవ ద్వారా విద్య అనే సూత్రంతో అభివృద్ధి చేయడం జాతీయ సేవా పథకం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పి.సాగర్, కె.పుండరీక నాయుడు, జగ్గయ్య నాయుడు, కె.సుబ్రమణ్యం నాయుడు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ విజయ్‌కుమార్, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

హామీల అమలులో కూటమి ప్రభుత్వం : ఎంఎల్‌ఏ

చంద్రగిరి, డిశంబర్ 1 ప్రభాతవార్త: హామీలను అంచెలంచెలుగా అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా ముందడుగులు వేస్తున్నట్లు ఎంఎల్‌ఏ పులివర్తి నాని తెలిపారు. మండల పరిధిలోని బుచ్చినాయుడు పల్లిలో సోమవారం ఆయన ఇంటింటికీ వెళ్ళి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 8292 మందికి రూ.3.41 కోట్లు పెన్షన్ల లబ్దిదారులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరామసుబ్బయ్య, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ వెంకటరత్నం, మార్కెట్ యార్డు చైర్మన్ గౌస్‌భాషా, టిడిపి మండల అధ్యక్షుడు ఏజి పల్లి బాల, ముడిపల్లి సురేష్ రెడ్డి, సర్పంచ్ రవి నాయుడు, కన్నయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

క్వాంటమ్ టెక్నాలజీపై అవగాహన పెంపొందించుకోవాలి

-తిరుపతి ఐఐటి ప్రొఫెసర్ డాక్టర్ రితీష్‌కుమార్ గంగ్వార్

నారాయణవనం, డిసెంబర్ 1 ప్రభాతవార్త: సాంకేతిక రంగంలో వేగంగా విస్తరిస్తున్న క్వాంటమ్ టెక్నాలజీపై అధ్యాపకులు అవగాహన పెంపొదించుకోవాలని తిరుపతి ఐఐటి ప్రొఫెసర్ డాక్టర్ రితీష్ కుమార్ గంగ్వార్ అన్నారు. సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాలలో "ఇంట్రడక్షన్ క్వాంటమ్ కంప్యూటింగ్" అనే అంశంపై కంప్యూటర్ అండ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం, అనంతపురం జెఎన్‌టియూఏ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ (ఎఫ్‌డిసి) సంయుక్త ఆధ్వర్యంలో 5 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ భోధనలో నూతన అభ్యాసాలను ప్రవేశ పెట్టడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్రసేన్ జేనా, ప్రిన్సిపాల్స్ డాక్టర్ బి.మధు, డాక్టర్ ఎం.జనార్ధన రాజు, హెచ్‌ఓడిలు డాక్టర్ ఆర్.ఎం.మల్లిక, డాక్టర్ ఈ.మురళి, డాక్టర్ ఆర్.జి.కుమార్, పిసిఓ డాక్టర్ హేమబాల, ఓసిసి డాక్టర్ డి.నాగరాజు, 40 మంది అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు : ఎంఎల్‌ఏ

నారాయణవనం, డిసెంబర్ 1 ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందిస్తున్నట్లు ఎంఎల్‌ఏ కోనేటి ఆదిమూలం తెలిపారు. మండలంలోని బ్రాహ్మణ తాంగల్ పంచాయతీ వడ్డీలలో సోమవారం ఆయన ఇంటింటికీ వెళ్ళి పించన్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెలా 1వ తేదీనే పించన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్, మాజీ ఎంపిపి గోవింద స్వామి, బిఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధనంజయులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

దోపిడీ కేసులో నిందితులు అరెస్ట్

తిరుపతి,డిసెంబర్ 1ప్రభాతవార్త: అలిపిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన దోపిడీ కేసులో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు అలిపిరి సిఐ పివిఎస్ రామకిశోర్ తెలిపారు. గత నెల 18వతేదీ ఉపాధ్యాయనగర్‌లో గోవిందం హోమ్‌స్టే సమీపంలోని ఖాళీస్థలంలో ఓ యాత్రికుడిని రాపిడో పేరుతో నలుగురు వ్యక్తులు నమ్మించి దోపిడీచేసుకెళ్ళిన విషయం తెలిసిందే. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు డిఎస్పీ భక్తవత్సలం ఆదేశాలతో సిఐ రామకిశోర్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో దోపిడీకి పాల్పడిన నిందితులు రేణిగుంట మండలం కరకంబాడి తారకరామానగర్‌కు చెందిన మహేశ్(21), జయ లక్ష్మణ కుమార్(22), కరకంబాడి జాఫర్(19), రామాంజనేయపురం కడపజిల్లాకు చెందిన ప్రభుదాస్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.వారినుండి 25వేల రూపాయలు నగదు, ఓ మోటారుసైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు సిఐ రామకిశోర్ తెలిపారు. మరో ఇద్దరు నిందితులు చందు, వివేక్ పరారీలో ఉన్నట్లు చెప్పారు. నిందితులపై రౌడీషీట్ తెరిచి వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంటుందని సిఐ తెలిపారు.

విద్యార్థులప్రతిభ

తిరుపతి విద్య, డిసెంబర్ 1 ప్రభాతవార్త : ధనలక్ష్మి శ్రీనివాసన్ విశ్వవిద్యాలయం నిర్వహించిన తొలి జాతీయస్థాయి మూట్ కోర్ట్ పోటీలో డా.అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు అయిన ధరణి,యశ్వంత్ మరియు జ్ఞాని పాల్గొని విశిష్ట ప్రతిభ కనబరిచారు.ఈ పోటీలో తమ సమగ్ర న్యాయ పరిశోధన నైపుణ్యాన్ని ప్రదర్శించి బెస్ట్ రీసెర్చర్ అవార్డు"ను సాధించడం ద్వారా సంస్థకు గౌరవం తెచ్చారు.వారి ఈ విజయాన్ని డా. అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ డా. తిప్పా రెడ్డి, మూట్ ట్రైనర్ లు అయిన అసిస్టెంట్ ప్రొఫెసర్ అతిర, అక్షయ్,కమిటీ సభ్యులు,అధ్యాపకులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ముందస్తు క్రిస్మస్ సంబరాలు

తిరుపతి విద్య, డిసెంబర్ 1 ప్రభాతవార్త : బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో యునైటెడ్ క్రిస్మస్ కార్యక్రమం ప్రారంభంలో బిషప్ గంజి ఎజ్రా అధ్యక్షత వహించగా రెవరెండ్ ఎంఏ అనిల్‌పాల్ ప్రారంభ ఉపన్యాసం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎల మంచిలి ప్రవీణ్ బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విచ్చేసారు.ఈ సందర్భంగా ప్రవీణ్ ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ దేవుని పిలుపు అందుకునే వారిగా, నిరీక్షి ంచే లా,దానిని నిర్వర్తించే విధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిషప్ జాన్ పాల్ ,బిషప్ అబ్రహం, బిషప్ వీ జాషువా, వి సుబ్బారావు, వి ఆనందరావు, ఎస్ ఆనందరావు, రాజ్ కుమార్ జ్యోతి ఫెడ్రిక్, అమెరికా దేశం వరల్డ్ బ్యాంక్ నుండి జాస్మిన్ మీసారపు, డోనాల్డ్, లాజరస్ గొల్లపల్లి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

తిరుపతి విద్య, డిసెంబర్ 1 ప్రభాతవార్త : పద్మావతి మహిళా డిగ్రీ,పీజీ కళాశాలలో సోమవారం ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుమల నారాయణమ్మ మాట్లాడుతూ ఎయిడ్స్ పై సమాజానికి అవగాహన కలిగించడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎయిడ్స్ వంటి మహమ్మారి హెచ్.ఐ.వి వైరస్ వలన సంక్రమిస్తుంది అన్నారు. వ్యాధి ప్రారంభ దశలోనే గుర్తిస్తే ఎయిడ్స్ గా పరిణమించకుండా అడ్డుకోవచ్చు అన్నారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదు,నివారణ ఒక్కటే మార్గం అని ప్రబోధించారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్.1 అధికారిణి డాక్టర్.కృష్ణవేణి మాట్లాడుతూ ఇంజెక్షన్ వేసుకోవాల్సి వచ్చినపుడు కొత్త సిరంజీలను వాడటం ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్,కస్తూరి,డాక్టర్. యామిని,డాక్టర్. పద్మావతి,విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాలలో గీతాజయంతి వేడుకలు.

తిరుపతి విద్య, డిసెంబర్ 1 ప్రభాత వార్త: గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాలలో సంస్కృతం,తెలుగు విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో గీతా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయని కళాశాల ప్రిన్సిపాల్ డా. బి సత్యనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో మొదటగా సంస్కృత అధ్యాపకుడు డా. కె కోటేశ్వరయ్య పరిచయ వాక్యాలను చెబుతూ గీతాజయంతి పర్వదినం యొక్క విశిష్టతను వివరిస్తూ, భగవద్గీత విద్యార్థుల వికాసానికి దిక్సూచి అని,భగవద్గీతలోనే జీవిత సారం ఉందన్నారు. గీతాజయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన వ్యాసరచన పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం గావించారు.ఈ కార్యక్ర మంలో డా.ఎం.మాదన్న, డా.జి.మంజుల, డా.మణి, డా.కె.శ్రీదేవి, కే.రేవతి, సి.దివ్య, ఎం.ప్రదా, ప్రియాసింగ్, డా.వినోద్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

క్లైమేట్ రిసైలైంట్ సప్లై చైన్స్‌మీద అవగాహన

తిరుపతి విద్య, డిసెంబర్ 1 ప్రభాతవార్త : స్థానిక కరకంబాడి రోడ్ లో ఉన్న శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్ లో మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో " క్లైమేట్ రిసైలైంట్ సప్లై చైన్స్ " అనే అంశం మీద అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమం కి ముఖ్య వ్యాఖ్యాత గా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్,లక్నో కి చెందిన ప్రొఫెసర్. డా.యెస్.వెంకట రమణయ్య విచ్చేసి కార్యక్రమంని ఉద్దేశించి ప్రసంగించారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా సరఫరా వ్యవస్త ను ఎలా బలోపేతం చేసుకోవాలి, వాతావరణ సంక్షోభం సంబవించినప్పుడు వాటిల్ని ఎలా ఎదురుకోవాలి అనే అంశం మీద ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, సెక్రటరీ, మన్నెం.రామసుబ్బారెడ్డి,డైరెక్టర్ మన్నెం. అరవిందు కుమార్ రెడ్డి,ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎన్. వాసు,విభాగాధిపతి డా.వాసు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్విజేసిలో ప్రపంచ ఎయిడ్స్ దినోత

తనియాలి వంతెన పరిశీలించిన ఆర్డీఓ

దొరవారిసత్రం, డిసెంబర్ 1, ప్రభాతవార్త :మండల ప్రాంతంలోని తనియాలి ఎదురుపట్టు వద్దనున్న పాలకాలవను స్థానిక తహశీల్దార్‌తో కలిసి ఆర్డిఓ కిరణ్మయి పరిశీలించారు. భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని ఎక్కడ కూడా ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ముందస్తుగా అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. వీరితో పాటు స్థానిక ఎస్సై కె. అజయ్ కుమార్, ఎండిఓ గోవర్ధన్, తహశీల్దార్ శైలుకుమారి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కోటలో భారీ వర్షం ..రోడ్లు జలమయం

కోట,డిసెంబర్ 1 ప్రభాతవార్త: దిత్వా తుపాను ప్రభావంతో కోట మండలంలో గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. కోటలో గాంధీ బోమ్మ సెంటర్ దాదారాయి గుంట సెంటర్, విద్యా నగర్‌లోని ప్రకాశం కాలనీ రోడ్డులు చెందోడు వీదులన్నీ జలయమంగా మారాయి. రోడ్డుపై నీరు చేరడంతో వామనదారులు ఇబ్బంది పడ్డారు. ప్రస్తుతం కోట మండలంలో వరి నాట్లు వేస్తున్నారు. ఈ వర్షంతో నాట్లు దెబ్బతింటాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుపాను నేపథ్యంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి

వెంకటగిరి, డిసెంబర్ 1 ప్రభాతవార్త : పట్టణంలోని హ్యాండ్లూమ్ టెక్నాలజీ వద్ద ఉన్న ఆరు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కొందరు బోగస్ పట్టాలు చేసుకుని ఆక్రమిస్తున్నారని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఆర్‌టిఐ విభాగం అధ్యక్షులు, కౌన్సిలర్ ఆరి శంకరయ్య తహశీల్దార్ నరసింహారావుకు ఫిర్యాదు చేశారు. 99/6 సర్వే నెంబర్లలో ఆరు ఎకరాల భూమి ఉందని తెలిపారు. కోట్లాది రూపాయల విలువ చేసే ఈ భూమి కొందరు కబ్జాదారులు బోగస్ పట్టాలతో ఆక్రమిస్తున్నారని చెప్పారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఏఎంసి చైర్మన్

బాలాయపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త: పేదల సంక్షేమ ప్రభుత్వ లక్ష్యమని ఏఎంసీ చైర్మన్ కొనుగోటి విశ్వనాథం తెలిపారు. మండలంలోని కడగుంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రతి నెల ఒకటో తేదీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇస్తోందని తెలిపారు. అర్హులైన ప్రజలందరికీ పెన్షన్లను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఇప్పించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

పెన్షన్లు పంపిణీ చేసిన నాయకులు

వెంకటగిరి, డిసెంబర్ 1 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సూచన మేరకు పంపిణీ చేసినట్లు మాజీ ఎంపీటీసీ తోట రామచంద్రయ్య తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీ పెన్షన్లను ఇంటి వద్దకు తీసుకెళ్లి చూస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తమ్మిరెడ్డి శివారెడ్డి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రూ. 2,26,93 కోట్లు పెన్షన్ పంపిణీ

వాకాడు, డిసెంబర్ 1 ప్రభాతవార్త: మండలంలోని సోమవారం ఎంపీడీవో సాయిప్రసాద్, తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, టిడిపి నాయకుడు రామలింగా రెడ్డిలు 2 కోట్ల 26 లక్షల 93 వేల రూపాయలు 5289 మంది వృద్ధులు, దివ్యాంగులుకు సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు.

- సచివాలయం తనిఖీ:

మండల పరిధిలోని వాకాడు ఒకటవ సచివాలయాన్ని సోమవారం ఎంపీడీవో సాయిప్రసాద్, సయ్యద్ ఇక్బాల్‌లు కలిసి తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. సచివాలయంలోని సంబంధించిన సిబ్బందితో పలు సూచనలు సలహాలు అందజేశారు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు.

గూడూరు కోసం అందరూ పోరాడుదాం

- వైసీపీ నాయకుడు సాయిప్రసాద్‌రెడ్డి

కోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త: తిరుపతి జిల్లాలో ఉన్న గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిపేందుకు పార్టీలకు అతీతంగా అందరూ కలిసి పోరాడి సాధించుకుందామని గూడూరు నియోజకవర్గం వైసీపీ యువజన అధ్యక్షుడు చిల్లకూరు సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం విద్యానగర్‌లో విలేఖర్లతో మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచార సభల్లో నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ గూడూరు నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్యే సునీల్‌కుమార్ కూడా అధికారం లోకి రాగానే నెల్లూరు జిల్లాలో గూడూరును విలీనం చేస్తామన్నారని గుర్తు చేశారు.

పది గ్రామాలకు మంచినీటి సరఫరా బంద్

కోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త: కోట మండలం గూడలి వద్ద స్వర్ణముఖి నదిలో మంచినీటి పథకానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడంతో గత రెండురోజులుగా పదిగ్రామాల ప్రజలు మంచినీటి కోసం అల్లాడుతున్నారు. గూడలి, చెందోడు, జరుగుమల్లి, నెల్లూరుపల్లి కొత్తపాలెం, ప్రకాశం కాలనీ, చంద్రశేఖరపురం తదితర గ్రామాల ప్రజలు మంచినీళ్ల కోసం వ్యవసాయ మోటార్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. మరోపక్క వాటర్ క్యాన్లు కొనుగోలు చేసి అవసరాలు తీర్చుకుంటున్నారు. సోమవారం ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు విషయమై చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ అరవింద్ చెప్పారు.

జిఎస్‌డబ్ల్యు అధికారిగా ఆలీబాషా:

కోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త : మండలానికి జిఎస్‌డబ్ల్యుఎస్‌గా ఆలీబాషా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన చిల్లకూరు మండలంలో పంచాయతీ కార్యదర్శిగా గ్రేడ్-1 నుంచి పదోన్నతి పొంది జిఎస్‌డబ్ల్యు ఆఫీసర్‌గా కోటకు నియమితులయ్యారు. సచివాలయాలను పర్యవేక్షిస్తూ ఉద్యోగులను సమన్వయం చేసుకుంటూ సేవలు అందిస్తారు.

ధాన్యం లారీ బోల్తా

నాయుడుపేట రూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త : మండలంలోని చలివేంద్రం గ్రామ సమీపంలో ధాన్యం లోడుతో వెళుతున్న లారీ సోమవారం బోల్తా పడింది. వివరాలిలా ఉన్నాయి. బద్వేల్ నుంచి ధాన్యం లోడుతో చెన్నైకి బయలుదేరిన లారీ మార్గంమధ్యంలో మేనకూరు రోడ్డు చలివేంద్రం గ్రామం వద్దకు వచ్చేసరికి ఎదురుగా మరో లారీ వచ్చింది. ఆ లారీని తప్పించబోయి రోడ్డుపక్కకు దిగి అదుపుతప్పి బోల్తాపడింది. అయితే ఈ ప్రమాదం నుంచి లారీ డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయటపడ్డారు. లారీలో ఉన్న ధాన్యం బస్తాలు పడిపోవడంతో మరో లారీలోకి ఎక్కించారు.

వర్షంలోను కొనసాగిన పింఛన్ల పంపిణీ

నాయుడుపేట రూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త: పట్టణంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ సోమవారం వర్షంలోను కొనసాగింది. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆదేశాల మేరకు నాయుడుపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ రఫీ సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జ్యోతి కార్యక్రమం వాయిదా

నాయుడుపేట రూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త: పట్టణంలో ఈ నెల 4వ తేదీన నిర్వహించాల్సిన శ్రీభగవాన్ అయ్యప్పస్వామి అఖండ కర్పూర జ్యోతి కార్యక్రమాన్ని వాయిదా పడిందని శ్రీ భగవాన్ అయ్యప్ప సేవాసంఘం అధ్యక్షులు కామిరెడ్డి రాజారెడ్డి తెలియజేశారు. దిత్వా తుపాను నేపథ్యంలో కురుస్తున్న వర్షాల కారణంగా అఖండ కర్పూర జ్యోతి కార్యమ్రాన్ని వాయిదా వేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ నెల 4న జరగాల్సిన జ్యోతి పూజోత్సవాన్ని 9వ తేదీకి మార్పు చేసినట్లు ఆయన తెలియజేశారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

ఓజిలి, డిసెంబర్ 1 ప్రభాతవార్త: ఓజిలి మండలం కురుగొండ గ్రామ పంచాయతీలో సచివాలయ సిబ్బందితో కలిసి కురుగొండ పిఎసిఎస్ అధ్యక్షులు, టిడిపి నాయకులు డాక్టర్ దారా అంకయ్య ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆదేశాలతో ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జోరువానలోను పింఛన్లు పంపిణీ

సూళ్లూరుపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త: ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను జోరు వాన సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతులు మీదుగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని సూళ్లూరు వాటర్ ట్యాంక్ సెంటర్లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జోరువాన ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజలను స్వయంగా కలిసి పింఛన్లు అందజేయడంతో పాటు క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సిఎస్ ఛైర్మన్ ఎజి కిషోర్, టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, పి.మాధవ నాయుడు, మేడా సాయి, వెంకటేష్ యాదవ్, ఆలీ, కొండలరావు, మునిరాజా, వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు బస్సు డ్రైవర్ మృతి!

సూళ్లూరుపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త: నెల్లూరు నుంచి చెన్నైకి వెళుతున్న భారతి బస్సు సర్వీస్ డ్రైవర్ శ్రావణ్ (45) సోమవారం మృతిచెందారు. ఉదయం నెల్లూరు నుంచి బయలుదేరిన బస్సు సూళ్లూరుపేటకు చేరిన వెంటనే స్టీరింగ్‌పై డ్రైవర్ శ్రావణ్ కుప్పకూలిపోయాడు. తక్షణమే బస్సులోని సిబ్బంది, ప్రయాణికులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఇతను గుండెపోటుతో మృతిచెందినట్లు భావిస్తున్నారు.

వ్యవసాయశాఖ కార్యాలయంలో చోరీ యత్నం

సూళ్లూరుపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త: పట్టణంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆదివారం చోరీయత్నం జరిగినట్లు సోమవారం వ్యవసాయశాఖ అధికారులు గుర్తించారు. దుండుగులు కార్యాలయం తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. కాగా, కార్యాలయంలోని కంప్యూటర్లు, ఫైళ్లను ఎత్తుకెళ్లలేదు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ బ్రహ్మనాయుడు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. రాత్రివేళలో గుర్తుతెలియని వ్యక్తులు మద్యం సేవించి చీకటిగా ఉండే ఈ ప్రాంతంలో చోరీయత్నానికి పాల్పడి ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ కార్యాలయం పరిధిలోని సబ్ రిజిస్ట్రార్, తహశీల్దార్, ఎంపిడిఓ, ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయాలు ఉన్నప్పటికీ ఇక్కడ మున్సిపాలిటీకి సంబంధించి వీధిలైట్లు సక్రమంగా లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని ప్రజలు అంటున్నారు.

సూళ్లూరుపేటలో ఎడతెరిపిలేని వర్షం

సూళ్లూరుపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త: దిత్వా తుపాను ప్రభావంతో సూళ్లూరుపేటలో గత రెండురోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. దీంతో సోమవారం జనజీవనం స్తంభించింది. తహశీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, సిఐ మురళీకృష్ణ, ఎస్ఐ బ్రహ్మనాయుడు, కమిషనర్ కె.చిన్నయ్యలు ఆర్డీఓ కిరణ్మయి నేతృత్వంలో తుఫాన్ కంట్రోల్ రూములు ఏర్పాటు చేయడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ఎన్నికల హామీని నెరవేర్చిన కూటమి ప్రభుత్వం

- ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

గూడూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త: ఎన్నికలకు ముందు చెప్పిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని, గూడూరు నియోజకవర్గంలో ప్రతి నెల పెన్షన్ల ద్వారా 16 కోట్ల 57 లక్షల 45 వేల రూపాయలు లబ్ధిదారులకు అందిస్తున్నామని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. సోమవారం గూడూరు పట్టణంలోని 17వ వార్డులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ విచ్చేసారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. లబ్ధిదారుల నివాసాలకు వెళ్లి ఎమ్మెల్యే, నాయకులు పెన్షన్లను అందజేశారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీ క్రమం తప్పకుండా పెన్షన్లు అందిస్తున్నామని ఎన్నికలకు ముందు చెప్పిన విధంగా పెంచి పంపిణీ చేస్తున్న అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు ప్రణీత్ యాదవ్, ఓం ప్రకాష్, రవీందర్ రెడ్డి, గోపాల్ రావు, సుబ్బయ్య, మునిగిరీష్, బిల్లు చెంచురామయ్య, రహీం, పులిమి శ్రీనివాసులు, స్వామిశెట్టి చెంచురామయ్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి మంజూరు : ఎమ్మెల్యే పాశం

గూడూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గూడూరు నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి ద్వారా మూడు కోట్ల 37 లక్షల 95 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని గత వైసిపి ప్రభుత్వంలో ఒక్కరికైనా సహాయం అందలేదని పని చేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. సోమవారం గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి ద్వారా వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే సునీల్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ రెడ్డి, దశరథరామిరెడ్డి, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు, చెంచురామయ్య, రహీం, రాజశేఖర్, జలీల్, కిషోర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా అవార్డు అందుకున్న డాక్టర్ లక్ష్మి నారాయణ

గూడూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త : ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మినారాయణ, బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్ ఎస్‌కే మౌలాలి, బీసీటీవీ సిబ్బంది బాబురావు, ఆదిశేషయ్య, దిలీప్‌లు ఉద్యోగ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు చేసినందుకు ప్రభుత్వం ఉత్తమ పురస్కార అవార్డులను ప్రకటించింది. ప్రపంచం ఎయిడ్స్ డే సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రలో ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. వీరిని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎస్.కె షరీనా, ఆర్ఎంఓ డాక్టర్. ప్రసూనా, డాక్టర్లు రాజా, వెంకటాచలపతి, ఏఓ కమల్ కిరణ్, నర్సింగ్ సూపరింటెండెంట్ స్వర్ణ కాంతం, డాక్టర్స్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

గూడూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గూడూరు కోర్టు ప్రాంగణంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె వెంకట నాగ పవన్, ఏడవ అదనపు జిల్లా జడ్జి సులోచన రాణి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ అరవ పార్వతయ్య, రజనీకాంత్ రెడ్డి పాల్గొని ఎయిడ్స్ అంటు రోగం కాదన్నారు. తగిన సమయంలో వైద్యం చేయించుకుని మంచి మందులు వాడి మంచి ఆహారం తీసుకుంటే ప్రాణాపాయ స్థితి నుంచి రక్షింపబడి వారి బ్రతికే జీవితకాలం పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం వద్దు

-ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై లోక్‌సభలో ఎంపీ గురుమూర్తి ప్రశ్న

వెంకటగిరి, డిసెంబర్ 1 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో తరచూ చోటుచేసుకుంటున్న ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై ఆందోళన వ్యక్తం చేస్తూ తిరుపతి ఎంపీ డా.మద్దిల గురుమూర్తి లోక్‌సభలో కీలక ప్రశ్న వేశారు. గత ఏడాది కాలంలో తిరుపతి పార్లమెంటు పరిదిలోని నాయుడుపేట, సత్యవేడు, శ్రీకాళహస్తి తోపాటుగా రాష్ట్రంలో జరిగిన పలు సంఘటనలు తనను తీవ్రంగా కలచివేశాయని తెలిపారు. పరిశుభ్రత లోపం, పాడైన ఆర్ఓ ప్లాంట్లు, శుభ్రం చేయని నీటి ట్యాంకులు, వంటగది పరిశుభ్రత లోపం వంటి కారణాల వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్న నేపథ్యంలో ఎంపీ ఈ సమస్యపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం వంటి వివరాలు కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి సమాధానం ఇస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన సమాచారం గురించి ప్రస్తావిస్తూ, ఇటీవల కొన్ని పాఠశాలలలో నీరు, ఆహారం కలుషితం కావడం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు మంత్రి స్పష్టం చేశారు. అయితే, వారందరికీ వైద్య చికిత్స అందించి డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించి, లోపాలు ఉన్న చోట వెంటనే సరిదిద్దినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు జరగక ముందే చర్యలు తీసుకొంటే సమస్య ఉండేది కాదన్నారు. అలాగే ఆహార నమూనాలను గుర్తింపు పొందిన ప్రయోగశాలలలో పరీక్షించడం వంటి చర్యలు అందులో భాగమని వివరించారు.

గూడూరును నెల్లూరు జిల్లాలో కలిపేవరకు బిజెపి ఉద్యమం

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు

కోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త: తిరుపతి జిల్లాలో ఉన్న గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిపేంత వరకు బిజెపి ఉద్యమం చేస్తుందని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు అన్నారు. సోమవారం ఆయన బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నారా చంద్రబాబునాయుడు గూడూరులో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో కూడా గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అదేవిధంగా కోటలో జరిగిన సభలో కూడా నారా లోకేష్ గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపలేకపోతే గూడూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోటేశ్వరరావు కోరారు. ఈ సమావేశంలో జిల్లా కోర్ కమిటీ సభ్యులు గిరిధర్‌రెడ్డి, కోట మండల బిజెపి అధ్యక్షులు సురేష్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పామంజి కృష్ణయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబరీష్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌కేఆర్‌డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

గూడూరు రూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త: స్థానిక ఎస్‌కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసులు, అధ్యాపక సిబ్బంది మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ అంతరాయాన్ని అధిగమించడం, ఎయిడ్స్ ప్రతిస్పందనను మార్చడం అనే థీమ్‌తో 2025 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసులు, శ్రీధర్ శర్మ, డాక్టర్ కే. శివప్రసాద్, డాక్టర్ విజయ మహేష్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నారాయణ రాజు, అధ్యాపకులు డాక్టర్ ఝాన్సీ వాణి, డాక్టర్ పీర్ కుమార్, రవిరాజు, లక్ష్మి హిమబిందు, గోపాల్, జనార్ధన్, భాష, సురేష్, శైలజ, సుందరమ్మ, ఉష, వినయ్ తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోండి

గూడూరు రూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త: గత అక్టోబర్ నుండి తుఫాన్ల ప్రభావంతో మగ్గం గుంతల్లో నీరు వచ్చి చేనేతలు పనులు లేక ఆకలితో పస్తులు ఉంటున్నారని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం గూడూరు కమిటీ సభ్యులు రాయవరం శ్రీనివాసులు, నారే వెంకటప్పయ్య పేర్కొన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం చేనేతలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. శ్రీనివాసులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

గూడూరు రూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త : చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మట్టం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గూడూరుని జిల్లా కేంద్రం చేయాలి

- గూడూరు నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష - ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు పవన్

గూడూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త: గూడూరు జిల్లా కేంద్రం చేయాలని, లేని పక్షంలో నెల్లూరు జిల్లాలో కలపాలని గతంలో చంద్రబాబు నాయుడు లోకేష్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని గూడూరు డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు పవన్ వెల్లడించారు. జేఏసీ కమిటీ ఏర్పాటు అయిందని మొదటిరోజు సోమవారం ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్ ఉపాధ్యాయులతో టవర్ క్లాక్ సెంటర్ నుండి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వర్షంలోనే తడుస్తూ ఉపాధ్యాయులు, మహిళలు భారీగా తరలివచ్చారు. తిరుపతి వద్దు నెల్లూరు వద్దు అంటూ నినాదాలతో పట్టణం మారుమోగింది. సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓకి వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు పవన్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ ప్రజలు నెల్లూరు జిల్లాతో ఎన్నో సంవత్సరాలుగా అనుబంధం ఉందని గూడూరును తిరుపతి జిల్లాలో కలపడంతో పలు పనుల నిమిత్తం వెళ్లాలని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గతంలో చంద్రబాబు నాయుడు, లోకేష్ హామీ ఇచ్చారని ఆ హామీని నెరవేర్చి ప్రజల ఆకాంక్షను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ దశరథరామిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బాలకృష్ణ రాజు, వేగూరు రాజేంద్ర, చిరంజీవి, మోహన్ దాస్, ప్రభాకర్, జమాల్, పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, టీచర్లు పాల్గొన్నారు.

అపకస్మారక స్థితిలో వున్న చిన్న మృతి!

శ్రీకాళహస్తి, డిసెంబర్ 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ వద్ద సోమవారం అపకస్మారక స్థితిలో పడి వున్న జంగాలపల్లికి చెందిన చిన్న (30) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. చికిత్స నిమిత్తం ఆసుపత్